


RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక



విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతీ యువకులకు జర్నలిస్టుగా పనిచేసేందుకు సదావకాశం

న్యూస్ వార్ దిన పత్రిక

నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నంబర్‌ను సంప్రదించండి.

94409 91979



నల్లగొండ | epaper.news war.com | శుక్రవారం 15, మే 2026 | సంపుటి :16 సంచిక :49 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00


## కార్లు వదలి.. బస్సులు, మెట్రోల్లో

# ప్రయాణించండి

- పని వేళల్లో మార్పుల కోసం కీలక ప్రతిపాదనలు
- మెట్రో స్టేషన్ల వద్ద పార్కింగ్, రైడ్, ఎలక్ట్రిక్ రిక్షాలు
- కేంద్రం కొత్త ఆంక్షలు





పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు సూత్రాలు పాటించాలని ప్రభుత్వా లతోపాటు ప్రజలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉద్యోగులపై కేంద్రం కొత్త ఆంక్షలు విధించింది. కార్లు వదలి.. బస్సులు, మెట్రోల్లో ప్రయాణించాలని ప్రజలకు స్పష్టం చేసింది. దేశ

2 లో..



రాజధాని న్యూఢిల్లీలోని ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక రవాణా ప్రణాళికను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. ప్రభుత్వ క్వార్టర్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు మెట్రో స్టేషన్ల మీదుగా ప్రత్యేక షటిల్ బస్సులు ప్రారంభించినట్లు తెలిపింది. మెట్రో, బస్సుల్లో ప్రయాణించే ప్రభుత్వ ఉద్యోగులకు 10 శాతం అదనపు రవాణా భత్యాన్ని పెంచుతామని ప్రకటించింది.



## మూడో దశ ‘సర్’

# అమలుకు ఈసీ గ్రీన్ సిగ్నల్..

2లో

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓటర్ల జాబితాల ‘ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)’ ప్రక్రియను మిగిలిన రాష్ట్రాల్లో అమలు చేసేందుకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడో దశ కింద 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఈసీ గురువారం ప్రకటించింది. ఇందులో హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్‌లకు మినహాయింపునిస్తున్నట్లు ఈసీ పేర్కొంది.

## కేరళం సీఎంగా

# వి.డి.సతీశన్



2

కేరళం ముఖ్యమంత్రిగా వి.డి. సతీశన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలో కేరళం సీఎంగా సతీశన్ పేరును ఏఐసీసీ ప్రకటించింది. కేరళం ముఖ్యమంత్రి పదవి రేసులో రమేశ్ చెన్నితాల, కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు అధిష్ఠానం ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. అయితే కేరళంలోని పార్టీ కేడర్ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని వి.డి.సతీశన్‌ను పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.



2

## ఢిల్లీ కారు బాంబు పేలుడు కేసు.. తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ


## కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్

# కీలక భేటీ.. పెట్టుబడులపై చర్చ



2

మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఆస్ట్రేలియా కాన్సల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు.



## చైనా టూర్‌కు ముందు ట్రంప్ సీక్రెట్ లెటర్.. నాకేమైనా అయితే..

2

## ప్రధాని సందేశం.. కాన్వాయ్

# తగ్గించుకోవాలని తెలంగాణ గవర్నర్ నిర్ణయం



2

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన పొదుపు చర్యలు పాటించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపును తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఆచరిస్తున్నారు. తన కాన్వాయ్‌ను తగ్గించుకోవాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు.

## వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం

2



వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి (జుశ్రీవేఱ మీుష్ట్రవంప్ర్షుఖుతీ =వ౬౬ఎ) విమర్శించారు. పంటల కొనుగోళ్లు చేయకపోవడంతో ప్రతిరోజూ రైతులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు.

# మూడో దశ 'సర్' అమలుకు ఈసీ గ్రీన్ సిగ్నల్..

## 16 రాష్ట్రాలు, 3 యూటీల్లో..

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓటర్ల జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)' ప్రక్రియను మిగిలిన రాష్ట్రాల్లో అమలు చేసేందుకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడో దశ కింద 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ ప్రక్రియను నిర్వహించనున్నట్టు ఈసీ గురువారం ప్రకటించింది. ఇందులో హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్‌లకు మినహాయింపునిస్తున్నట్టు ఈసీ పేర్కొంది. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి




తీసుకుని ఆయా ప్రాంతాలకు త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని స్పష్టం చేసింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పేరిట చేపట్టిన ప్రక్షాళన కార్యక్రమం.. 2025 జూన్–సెప్టెంబర్‌లో బిహార్‌లో తొలి దశ కింద నిర్వహించారు. రెండో దశ 2025 అక్టోబర్ 27న.. ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు మొత్తం 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభించింది ఈసీ. ఈ ప్రక్రియ ఫలితంగా మొత్తం ఓటర్ల సంఖ్య సుమారు 10.2 శాతం మేర తగ్గింది. దీంతో ఓటర్ల సంఖ్య 50.99 కోట్ల నుంచి 45.81 కోట్లకు పడిపోయింది. జనగణన ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న ఇళ్ల జాబితా తయారీకి ఉపయోగించే ఉమ్మడి క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని దృష్టిలో ఉంచుకుని మూడో దశ షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు ఈసీ తెలిపింది. ఈ దశలో 3.94 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు(బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్లను సర్వే చేస్తారని పేర్కొంది. 'సర్' మూడో దశ షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ.. 'ఓటర్లందరూ ప్రత్యేక సమగ్ర సవరణలో ఉత్సాహంగా పాల్గొనాలి. అర్హులైన ఓటర్లు మాత్రమే ఉండేలా.. అనర్హుల పేర్లేవీ చేరకుండా చూసుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నాం' అని అన్నారు.

# కార్లు వదలి.. బస్సులు, మెట్రోల్లో ప్రయాణించండి

## పని వేళల్లో మార్పుల కోసం కీలక ప్రతిపాదనలు

## మెట్రో స్టేషన్ల వద్ద పార్కింగ్, రైడ్, ఎలక్ట్రిక్ రిక్షాలు

## కేంద్రం కొత్త ఆంక్షలు

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు సూత్రాలు పాటించాలని ప్రభుత్వా లతోపాటు ప్రజలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉద్యోగులపై కేంద్రం కొత్త ఆంక్షలు విధించింది. కార్లు వదలి.. బస్సులు, మెట్రోల్లో ప్రయాణించాలని ప్రజలకు స్పష్టం చేసింది. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక రవాణా ప్రణాళికను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. ప్రభుత్వ క్వార్టర్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు మెట్రో స్టేషన్ల మీదుగా ప్రత్యేక షటిల్ బస్సులు ప్రారంభించినట్లు తెలిపింది. మెట్రో, బస్సుల్లో ప్రయాణించే ప్రభుత్వ ఉద్యోగులకు 10 శాతం అదనపు రవాణా భత్యాన్ని పెంచుతామని ప్రకటించింది. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల పని వేళల్లో మార్పుల కోసం కీలక ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించింది. నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ వాడే ఉద్యోగులకు ఆ కార్డులో ముందే నగదు చెల్లించాలని నిర్ణయించినట్లు కేంద్రం పేర్కొంది. మెట్రో స్టేషన్ల వద్ద పార్కింగ్, రైడ్ సదుపాయాలతోపాటు ఎలక్ట్రిక్ రిక్షాల సంఖ్యను



కూడా పెంచినట్లు వివరించింది. పర్యావరణ పరిరక్షణ కోసం కార్ పూలింగ్, మెట్రో ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలను కోరింది. ముడి చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో పొదుపు చర్యలు చేపట్టాలంటూ వివిధ మంత్రిత్వ శాఖలకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. సెంట్రల్ విస్టా ఏరియాలో సొంత వాహనాల వాడకాన్ని తగ్గించాలని అధికారులను ఆదేశించింది. ఉదయం 8:30 నుంచి 9:30 మధ్య ప్రతి 10 నిమిషాలకు ఒక షటిల్ బస్సు అందుబాటులో ఉంటుందని వివరించింది. ఢిల్లీలోని సెంట్రల్ విస్టా పరిధిలో తిరగడానికి 12 ప్రత్యేక బస్సులతో 'ఇన్నర్ – ఔటర్ లూప్' వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కేంద్రం వివరించింది.

# కేరళం సీఎంగా వి.డి.సతీశన్

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

కేరళం ముఖ్యమంత్రిగా వి.డి. సతీశన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలో కేరళం సీఎంగా సతీశన్ పేరును ఏఐసీసీ ప్రకటించింది. కేరళం ముఖ్యమంత్రి పదవి రేసులో రమేశ్ చెన్నితాల, కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు అధిష్ఠానం ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. అయితే కేరళంలోని పార్టీ కేడర్ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని వి.డి.సతీశన్‌ను పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

### చివరగా సతీశన్ ఎంపిక..

ఏప్రిల్‌లో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఆ జాబితాలో కేరళం అసెంబ్లీ కూడా ఉంది. ఈ ఎన్నికల్లో కేరళం ఓటరు స్పష్టమైన తీర్పు ఇచ్చాడు. 140 అసెంబ్లీ స్థానాలు ఉన్న కాంగ్రెస్ సారథ్యంలోని యూనైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)కు 102 స్థానాలు కట్టబెట్టాడు. దీంతో పదేళ్ల ఎల్‌డీఎఫ్ పాలనకు ఫుల్ స్టాప్ పడినట్లు అయింది. అయితే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై తీవ్ర పోటీ నెలకొంది. దాంతో పార్టీ అధిష్ఠానం కేరళలోని కాంగ్రెస్ నేతలతో వరుసగా సంప్రదింపులు జరిపి చివరకు వి.డి.సతీశన్‌ను ఎంపిక చేసింది.

### ఫలితాలు వెలువడిన 10 రోజులకు..

ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ హయాంలో వి.డి.సతీశన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. క్లిష్ట సమయలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ఆయన తీవ్రంగా శ్రమించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి తీసుకు రావడంలో సతీశన్ కీలక పాత్ర పోషించారు. కేరళంలోని కాంగ్రెస్ పార్టీ కేడర్‌లో కూడా ఇదే అభిప్రాయం బలంగా ఉంది. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న అధిష్ఠానం సతీశన్ వైపు మొగ్గు చూపింది. దీంతో మే 4వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దాదాపు పది రోజులకు కేరళం ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక జరిగింది.

### ఆరు సార్లు ఎమ్మెల్యేగా..

వి.డి. సతీశన్ పూర్తి పేరు వడస్సేరి దామోదరన్ సతీశన్. 1964, మే 31వ తేదీన ఆయన జన్మించారు. ఆయన స్వస్థలం ఎర్నాకులం జిల్లాలోని నెట్టూరు. పరాపూర్ నుంచి వరుసగా ఆరు సార్లు.. 2001, 2006, 2011, 2016, 2021, 2026లో ఎమ్మెల్యేగా సతీశన్ ఎన్నికయ్యారు. రాజకీయాల్లోకి రాక ముందు ఆయన కేరళ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2026 ఎన్నికలకు ముందు కేరళ ప్రతిపక్ష నేతగా సతీశన్ ఉన్నారు.

# ఢిల్లీ కారు బాంబు పేలుడు కేసు.. తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

ఢిల్లీ: ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు ఘటన దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తొలి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. న్యూఢిల్లీలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 7,500 పేజీల ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది. 2025 నవంబర్ 10వ తేదీ సాయంత్రం డాక్టర్ ఉమర్ ఉన్ నబీ కారు నడుపుకుంటూ వచ్చి ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో 11 మంది మృతిచెందగా.. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ పేలుడు ఘటనపై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ సుదీర్ఘ దర్యాప్తు చేపట్టింది. జమ్మూకాశ్మీర్, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ సహా ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో కేసును విస్తృతంగా విచారించింది. 588 మంది వాంగ్మూలాలతో పాటు వివిధ రకాల సాక్ష్యాలను సేకరించింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్ఐఏ పలు కీలక అంశాలను వెల్లడించింది. కారు పేలుడులో మృతిచెందిన డాక్టర్ ఉమర్ ఉన్ నబీ సహా 10 మందికి అన్సార్ ఘజ్వత్–ఉల్–హింద్ (ఆ+బ౨) సంస్థతో సంబంధం ఉందని తెలిపింది. డాక్టర్ నబీతో పాటు ఆమిర్ రషీద్ మీర్, జసీర్ బిలాల్ వానీ, డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ అదీల్ అహ్మద్ రథర్, డాక్టర్ షాహీన్ సయీద్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగే, సోయాబ్, డాక్టర్ బిలాల్ నసీర్ మల్లా, యాసిర్ అహ్మద్ దార్‌లు అన్సార్ ఘజ్వత్–ఉల్–హింద్‌తో సంబంధం కలిగి ఉన్నట్లు పేర్కొంది. ఈ సంస్థ అల్–ఖైదా ఇన్ ది ఇండియన్ సబ్‌కాంటినెంట్ అనుబంధ సంస్థగా ఎన్ఐఏ వెల్లడించింది. అయితే ఏక్యూఐఎస్, దాని అనుబంధ సంస్థలను 2018 జూన్‌లో భారత కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించినట్లు తెలిపింది. వీరంతా భారత ప్రభుత్వాన్ని కూలదోసి షరియా పాలనను అమలు చేయడానికి కుట్రలు పన్నారని పేర్కొంది. ఇందుకోసం మారణాయుధాలను కూడా సమకూర్చుకున్నట్లు తెలిపింది. నిందితులపై యూఏపీఏ చట్టం–1967, భారతీయ న్యాయ సంహిత–2023, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్–1908, ఆర్మ్స్ యాక్ట్–1959, పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ నివారణ చట్టం–1984 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 11 మందిని అరెస్టు చేసినట్లు, దర్యాప్తులో భాగంగా మరికొందరి పాత్ర కూడా వెలుగులోకి వచ్చినట్లు వెల్లడించింది. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఎన్ఐఏ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# చైనా టూర్‌కు ముందు ట్రంప్ సీక్రెట్ లెటర్.. నాకేమైనా అయితే..

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

చైనా టూర్‌కు వెళ్లేముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు సీక్రెట్ లెటర్ రాశారు. తాను గనక చనిపోతే ఏం చేయాలనేదానిపై వాన్స్‌కు లేఖలో స్పష్టమైన సూచనలను చేశారు. ఈ మేరకు శ్వేతసౌధం కౌంటర్ టెర్రరిజమ్ అధికారి గోర్కా తాజాగా కీలక విషయాలను వెల్లడించారు. ప్రముఖ వార్తాసంస్థ న్యూయార్క్ పోస్టుకు చెందిన పాడ్‌కాస్ట్‌లో ఈ వివరాలను పంచుకున్నారు. విదేశీ పర్యటనలపై వెళ్లే ముందు ప్రతిసారీ అమెరికా అధ్యక్షుడు ఈ సీక్రెట్ లేఖను వాన్స్ కోసం వదిలివెళతారని తెలిపారు. 'ట్రంప్ వినియోగించే రిసొల్యూట్ డెస్క్‌లోని సొరుగులో వాన్స్ కోసం ఈ లేఖ ఉంటుంది. తాను చనిపోతే ఏం చేయాలనే దానిపై ట్రంప్ ఇందులో స్పష్టమైన సూచనలు ఇస్తారు' అని అన్నారు. చైనా పర్యటనలో కూడా ట్రంప్‌పై హత్యాయత్నానికి అవకాశాలు ఉంటాయా? అన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. 'ప్రతి సందర్భంలో అనుసరించాల్సిన విధివిధానాలు ఉంటాయి.. మీతో అన్నీ చెప్పలేను కానీ చాలా ప్రొటోకాల్స్ ఉంటాయి' అని ఆయన వివరించారు. ఇటీవల ఇరాన్‌పై దాడులకు మునుపు కూడా ట్రంప్ ఇలాంటి కామెంట్స్ చేశారు. ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో తనకేమైనా అయితే ఏం చేయాలనే విషయంలో వాన్స్‌కు చాలా స్పష్టమైన సూచనలు చేశానని చెప్పారు. 'నాకు గనక ఏమైనా అయితే ఆ దేశాన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టేయాలని చెప్పాను. బాంబుల వర్షం కురిపించాలని చెప్పాను' అంటూ ఇరాన్‌ను ఉద్దేశించి ఘాటు హెచ్చరికలు చేశారు.

# కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్ కీలక భేటీ.. పెట్టుబడులపై చర్చ

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రధాని సందేశం.. కాన్వాయ్ తగ్గించుకోవాలని తెలంగాణ గవర్నర్ నిర్ణయం

హైదరాబాద్,

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన పొదుపు చర్యలు పాటించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపును తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఆచరిస్తున్నారు. తన కాన్వాయ్‌ను తగ్గించుకోవాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దేశ ప్రధాని సందేశానికి తాము మద్దతు ఇస్తున్నామని గవర్నర్ వెల్లడించారు. వాహనాలను తగ్గించే ప్రధాని కార్యక్రమాన్ని తాము అమలు చేస్తున్నట్లు చెప్పారు. లోక్ భవన్‌లో ఇప్పటికే సగం వాహనాలను తగ్గించామని అన్నారు. వాహనాలను తగ్గించడం వల్ల ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు.. ప్రధాని సందేశాన్ని అమలు చేయాలని గవర్నర్ కోరారు.

# వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం: మహేశ్వర్ రెడ్డి

నిర్మల్, న్యూస్‌వార్ ప్రతినిధి

వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి (జుశ్రీవ్ఞ మీఖ్ప్రవంప్త్రఖ్ఘుతీ =వ౨౨ఎ) విమర్శించారు. పంటల కొనుగోళ్లు చేయకపోవడంతో ప్రతిరోజూ రైతులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు కనీసం 40శాతం కూడా పంటల కొనుగోళ్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) నిర్మల్ జిల్లాలో రైతు ధర్నాలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

### రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు..

పంట కొనుగోళ్లలో జాప్యంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అకాల వర్షాలతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలకు.. వాస్తవ పరిస్థితికి పొంతన లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నీసంచులను కూడా సరఫరా చేయలేని దీనావస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ, తరుగు పేరిట రైతులను దగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి కోరారు.

# బడా బాబుల పిల్లలే టార్గెట్‌గా డ్రగ్స్ విక్రయం.. ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సూరారం– కొంపల్లి హైటెన్షన్ రోడ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కారులో డ్రగ్స్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో కారు ఆపిన అధికారులు.. తనిఖీలు చేపట్టగా డ్రగ్స్ బయటపడింది. నిందితులు నుంచి మూడు గ్రాములు ఎండీఎంఏ, 36 గ్రాముల ఓజీ కుష్, 7 గ్రాముల చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.2.58 లక్షలు ఉంటుందని అంచనా. బడా బాబుల పిల్లలే టార్గెట్‌గా డ్రగ్స్ అమ్మకాలు జరిపి.. నిందితులు



భారీగా సొమ్ము చేసుకుంటున్నట్లు ఎస్టీఎఫ్‌బీ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్‌తో పాటు కారును సీజ్ చేశారు. డ్రగ్స్‌ను ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు, ఎప్పటి నుంచి ఈ దందా నడిపిస్తున్నారనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల వెనక పెద్ద ముఠా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# భారత్ పయనం స్వేచ్ఛ వైపేనా?

నేటి భారతదేశ రాజకీయ ముఖచిత్రం ఒక క్లిష్టమైన సంధి కాలంలో ఉంది. దశాబ్దాల పాటు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన దేశం, నేడు 'ఒకే దేశం –ఒకే సంస్కృతి' అనే నినాదం వెనుక తన వైవిధ్యాన్ని కోల్పోతోంది. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మతాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకుని, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చరిత్ర పుటలను తిరగేస్తే, అధికారాన్ని నిలబెట్టుకోవడానికి పాలకులు అనుసరించే మార్గాలు కాలంతోపాటు మారుతుంటాయి. 16వ శతాబ్దంలో ఇటలీకి చెందిన రాజనీతి తత్వవేత్త నికోలో మాఖియావెలి తన ప్రసిద్ధ గ్రంథం 'ది ప్రిన్స్' (ఠష్టవ ూతీఱఅషవ) ద్వారా రాజకీయాలను మతం, నైతికత నుండి వేరు చేసి, 'రాజకీయ లౌకిక వాదానికి' పునాది వేశారు. కానీ, నేటి భారతదేశంలో నరేంద్ర మోడీ హయాంలో రాజకీయాలు మళ్లీ మతంతో ముడిపడి, ఒక విలక్షణమైన మలుపు తిరుగుతున్నాయి. ఈ పరిణామం రాజ్యాంగ వ్యవస్థల పతనం వైపు దారి తీస్తోందా? భారతీయులను ఆధునిక యుగం నుండి మధ్య యుగపు ఆలోచనా ధోరణిలోకి నెడుతోందా? అన్నది నేడు మేధావుల ముందున్న ప్రధాన ప్రశ్న. మాఖియావెలి కంటే ముందు, పాలన అనేది దైవ కార్యంగా భావించబడేది. ఆదర్శాల మీద కాదు' అని ఆయన స్పష్టం చేశారు. మాఖియావెలి మతాన్ని వ్యక్తిగత విషయంగా చూశారు. రాజకీయాలలో మతాన్ని కేవలం ప్రజలను నియంత్రించే ఒక 'సాధనం'గా మాత్రమే వాడాలని సూచించారు తప్ప, మతమే రాజకీయంగా మారకూడదన్నారు. 'ఒక పాలకుడు దయాగుణం, విశ్వాసం, మానవత్వం, మత విశ్వాసం కలిగి ఉన్నట్టు కనిపించడం అవసరం, కానీ వాటిని నిజంగా కలిగి ఉండటం ప్రమాదకరం అన్నారు. మాఖియావెలి రాజకీయాల నుండి మతాన్ని వేరు చేయాలని చెబితే, నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి మతాన్ని రాజకీయాలకు ప్రధాన ఇంధనంగా మార్చుకుంది. 'మతం అనేది వ్యక్తిగత విశ్వాసం కావాలి, కానీ అది అధికార పీఠానికి నిచ్చెనగా మారినప్పుడు... మానవత్వం మంటగలిసి, మతోన్మాదం రాజ్యమేలుతుంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీషర్లు వాడిన విభజించు – పాలించు సూత్రాన్ని, నేడు మతం ప్రాతిపదికన ఓటర్లను చీల్చడానికి ఉపయోగిస్తున్నారు. ఎన్నికల సమయంలో ద్వేషపూరిత ప్రసంగాలు చేయడం, ప్రత్యర్థులను శత్రువులుగా, ఒక వర్గం ప్రజలను పరాయి వారుగా చిత్రించడం ప్రజాస్వామ్య పునాదులను కదిలిస్తోంది. రాజకీయాలకు మతం తోడైనప్పుడు, తటస్థంగా ఉండాల్సిన వ్యవస్థలు ప్రభావితమవుతాయి. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, మీడియా వంటి ప్రజాస్వామ్య స్తంభాలు మతపరమైన భావోద్వేగాల ముందు తలవంచుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. రాజ్యాంగంలోని 'సెక్యులరిజం' (లౌకికవాదం) అనే ఆత్మ క్రమంగా క్షీణిస్తోంది. భారత రాజ్యాంగం 'లౌకిక వాదం' మీద నిలబడింది. కానీ నేడు వ్యవస్థలన్నీ ఒకే భావజాలం కిందకు వెళ్తున్నాయి. ఇసి, సిబిఐ, ఇడి వంటి స్వతంత్ర సంస్థలు స్వయం ప్రతిపత్తిని కోల్పోయి, నిర్వీర్యం అవుతూ అధికార పార్టీకి కీలుబొమ్మలుగా మారాయన్నది బహిరంగ రహస్యం. భావప్రకటనా స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపడంతో మనుగడలో ఉన్న ప్రజాస్వామ్యానికి మరణశాసనం లిఖించబడుతుంది. ఆధునిక భారతంలో 'మనువాదం' మళ్లీ కొత్తరూపంలో ప్రవేశిస్తోంది. దళితులు, గిరిజనులు, మైనారిటీలపట్ల పెరుగుతున్న హింస, వివక్ష దీనికి నిదర్శనం. రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని కాలరాస్తూ, వర్ణ వ్యవస్థలోని ఆధిపత్య పోకడలను పరోక్షంగా ప్రోత్సహించడం ఆందోళనకరం మనువాద పోకడలతో ఆర్థిక, సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అధికారం కోసం బిజెపి అనుసరిస్తున్న వ్యూహాల్లో మతపరమైన హింస ఒక భాగంగా మారింది. అల్లర్లు సృష్టించడం ద్వారా ప్రజల మధ్య అగాధాన్ని పెంచి, ఆ అభద్రతా భావం నుంచి ఓట్లను పిండుకోవడం ఒక విష సంస్కృతికి తెరలేపింది. మత ఘర్షణలు కేవలం ప్రాణాలను తీయడమే కాకుండా, దేశ ఆర్థిక, సామాజిక ఐక్యతను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. మాఖియావెలి చెప్పినట్టు, అధికారాన్ని కాపాడుకోవడానికి పాలకుడు ఏదైనా చేయవచ్చు (ఠష్ట్రవ వఅస యబర్‌అటఅవర్ ష్ట్రవ ఎమ్షఅం). కానీ మోడీ మతాన్ని ఉపయోగించి ప్రజామోదాన్ని పొందుతూ, రాజ్యాంగ నియమాలను తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చుకుంటున్నారు. నేటి పరిస్థితులు అంబేద్కర్ భయపడిన ఆ రోజులను గుర్తుచేస్తున్నాయి. సంప్రదాయాల పేరుతో అణచివేతను సమర్థించే ధోరణి పెరుగుతోంది. 'రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దానిని అమలు చేసే వ్యక్తులు దుర్మార్గులైతే అది విఫలమవుతుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ ఒక దేశం ఆర్థికంగా ఎంత అభివృద్ధి చెందినా, సామాజికంగా వెనక్కి వెళ్తుంటే ఆ అభివృద్ధికి అర్థం లేదు. మతం మనిషికి శాంతిని ఇవ్వాలి, కానీ రాజకీయాలకు ఆయుధంగా మారకూడదు. ప్రజలను విద్య, వైద్యం, ఉపాధి వంటి ఆధునిక సమస్యల వైపు కాకుండా, గత చరిత్రలోని గొడవలు, మతపరమైన ఆధిపత్యం వైపు మళ్లించడం ద్వారా దేశాన్ని 'మధ్యయుగపు మత బానిసత్వం' వైపు తీసుకెళ్తున్నారనే విమర్శ బలంగా వినిపిస్తోంది. రాజ్యాంగ విలువలను పక్కన పెట్టడం భావి తరాలకు మనం ఇచ్చే చేదు బహుమతి. మేధావులు, యువత, సామాన్య ప్రజలు నిద్ర మేల్కోవాల్సిన సమయం ఇది. 'ప్రజాస్వామ్యంలో మౌనం అనేది నిరంకుశత్వానికి ఇంధనం వంటిది. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యానికి ప్రాణం' రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అంటే దేశాన్ని కాపాడుకోవడమే. మత రాజకీయం తాత్కాలికంగా అధికారాన్ని ఇవ్వవచ్చు, కానీ అది దేశ ఆత్మను చంపేస్తుంది. 'మతం అనేది రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు, అది మతాన్ని భ్రష్టు పట్టిస్తుంది, రాజకీయాలను విషపూరితం చేస్తుంది.' నేటి భారతీయులు తమను తాము ప్రశ్నించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. మనం రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామా? లేక మతపరమైన ఉద్వేగాల మధ్య బందీలుగా మారుతున్నామా? అంధవిశ్వాసాల నుండి బయటపడి, ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకున్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.



# నైపుణ్య కేంద్రాలుగా లేబర్ అడ్డాలు

## చంద్రబాబు ఆలోచనతో మారనున్న జీవితాలు

### అసంఘటితరంగ కార్మికులకు పనిభరోసా

### కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్

**విజయవాడ,**

లేబర్ అడ్డాలు కేవలం పనికోసం వేచిచూసే ప్రదేశాలు కావు, అవి శ్రమజీవుల ఆత్మగౌరవానికి, స్వాభిమానానికి ప్రతీకలుగా నిలిచేలా తీర్చిదిద్దుతున్నామని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కష్టజీవుల ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేబర్ అడ్డాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వారికి నైపుణ్య శక్షణ ఇప్పించడం ద్వారా నిష్ణాతులను చేయాలన్న సంకల్పం ఉందన్నారు. . రాష్ట్రంలో 80 లక్షల మంది అసంఘటిత కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గంగా, వారిని గౌరవప్రదమైన జీవనం వైపు నడిపించే కేంద్రాలుగా ఈ అడ్డాలు మారబోతు న్నాయన్నారు. మేడే రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణా జిల్లా పమిడిముక్కలో ఈ లేబర్ అడ్డాను లాంఛనంగా ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని 15 నగరాల్లో ఈ అడ్డాలను నిర్మిస్తున్నారు. రాబోయే రోజుల్లో వీటిని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మార్చనున్నారు. స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులిస్తారు. తద్వారా వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి స్కిల్డ్ లేబర్‌గా తయారు చేస్తారు. ఇప్పటికే నైపుణ్యం ఉన్న వారికి కూడా మరింత శిక్షణ ఇచ్చి హైపవర్ స్కిల్డ్ లేబర్‌గా గుర్తిస్తారు. తద్వారా కార్మికుల సంక్షేమం, జీవితాలను సమూలంగా మార్చాలన్నది చంద్రబాబు ఉద్దేశం అని వివరించారు. అంతేకాకుండా ఈఎస్ఐ ఆస్పత్రుల ద్వారా వీరికి మెరుగైన వైద్యం అందిస్తారు. కార్మికుల సేవలు అవసరమైన ప్రజలు నేరుగా లేబర్ చౌక్‌కు వెళ్ళి సంప్రదించొచ్చు. అంతేకాకుండా కార్మికులకు పక్కా చిరునామా, వీరందరి కోసం తగిన సదుపాయాలతో ప్రత్యేక భవనాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. అందుకు సంబంధించి స్థల సేకరణ కూడ జరుగుతున్నది. లేబర్ అడ్డాల్లో



మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15 లక్షలు చొప్పున ఖర్చు చేస్తారు. వీటిలో తాగునీటి సదుపాయం, పురుషులు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, వంద నుంచి రెండు వందల మంది కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తారు.. తెల్లవారుజామునే లేచి, ఎండనక, వాననక పని కోసం రో÷–డడెక్కి, ఆత్మవిశ్వాసంతో కష్టపడే శ్రామికులకు నైతిక బలం ఈ అడ్డాలు. కూటమి ప్రభుత్వం కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు లేబర్ అడ్డాల వద్ద ఆధునిక వసతులు, విశ్రాంతి గదులు కల్పించాలని నిర్ణయించిందన్నారు. ఉన్న ఊరిలో ఉపాధి లేక పట్టణాలకు వలసపోయి అడ్డా కూలీలుగా మారిన ఉదంతాలు కోకొల్లలు, గ్రామాల నుంచి పని కోసం నగరంలోని కూలీ అడ్డాకు తరలివచ్చేవారు. ప్రతిపక్ష నాయకుడుగా రాష్ట్రంలో పర్యటించినప్పుడు కుటుంబాన్ని పోషించడానికి ఆ కష్టజీవులు పడుతున్న తపనకు పరిస్కారం చూపాలనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు మదిలో మెదిలింది. నిరుపేద కుటుంబాలు మనుషులుగా తల ఎత్తుకుని బతికినప్పుడే కదా అభివృద్ధి అని ఆయన భావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ కూలీలకు ఏదో ఒక ప్రయోజనం చేకూర్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా కార్యాచరణ ప్రణాళికకు రూపకల్పన ప్రారంభించింది. ఆ ప్రణాళికకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులు పనుల కోసం రోజూ ఉదయం రోడ్లపక్కన వేచి చూసే పని లేకుండా లేబర్ అడ్డాలకు శ్రీకారం చుట్టిందన్నారు. వచ్చే ఏడాదిలో రాష్ట్రానికి మరిన్ని ప్రైవేట్ కంపెనీలు రానున్నాయి. ఆయా కంపెనీల నిర్మాణాలు సాగేటప్పుడు వారికి నైపుణ్యం ఉన్న కార్మికులు కావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న కార్మికులను పెంచడం ద్వారా పెట్టుబడిదారులు వేర్వేరు ప్రాంతాల నుంచి కార్మికులను తెచ్చుకోకుండా స్థానికులకు ఉపాధి కల్పించాలనేది చంద్రబాబు నాయుడు ఆలోచన. ఆ దిశగా అడుగులు వేయడం వల్ల కార్మికులకు మేలు జరుగుతుందని, రాష్ట్రానికి కూడా ఉపయోగపడుతుందనే ముందు చూపుతోనే ఆయన లేబర్ అడ్డాలకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా కార్మికుల సంక్షేమం కోసం కబుర్లు చెబుతూ కాలక్షేపం చేయకుండా వారి కోసం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం కూటమి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అని వాసంశెట్టివివరించారు.

## భారతదేశ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి చాటింది

### శాస్త్రవేత్తలు, ఇన్నోవేటర్లు చంద్రబాబు శుభాకాంక్షలు

**అమరావతి,**

జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇన్నోవేటర్లు, యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. పోఖ్రాన్ విజయంతో భారతదేశ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. జ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణల ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. భవిష్యత్తు టెక్నాలజీల కోసం ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ఎకోసిస్టమ్ నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతను ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దేందుకు భారీ స్థాయిలో డీప్‌టెక్ స్కిల్లింగ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. 2026–27 నాటికి రెండు లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని 10 లక్షల మందికి విస్తరించే ప్రణాళికను రూపొందిస్తున్నామని అన్నారు. డిజిటల్ లెర్నింగ్, ఇండస్ట్రీ ట్రైనింగ్, గ్లోబల్ సర్టిఫికేషన్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నీలిట్, ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కేంద్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, సెమీకండక్టర్ టెక్నాలజీలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచే కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులకు వరల్డ్ క్లాస్ ల్యాబ్స్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఎన్‌పిటెల్ జాతీయ పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు 4 గోల్డ్, 14 సిల్వర్ మెడల్స్ సాధించడం రాష్ట్ర ప్రతిభకు నిదర్శనమని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీ కోర్సుల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొని ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. క్వాంటమ్ వ్యాలీ విజన్ ద్వారా భవిష్యత్ టెక్నాలజీలకు సిద్ధమయ్యే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రపంచ స్థాయి పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలు, స్టార్టప్ అవకాశాలు, ఇండస్ట్రీ కనెక్టివిటీతో ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ప్రపంచ మార్కెట్ అవసరాలకు తగిన మానవ వనరులను తయారు చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




## ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం

### మరచిపోలేని అనుభూతిని పొందాం

### ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ భావోద్వేగం

**అమరావతి,**

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా స్పందించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ప్రధాని పర్యటనను ప్రత్యేకమైన సందర్భంగా వారు అభివర్ణించారు. ప్రధాని మోదీకి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తమ కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేని, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం ఇదని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ రోజు తమ నివాసంలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం



తమకు లభించిన గొప్ప గౌరవం, సంతోషమని చెప్పుకొచ్చారు. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని తమతో గడిపిన ఈ సందర్భం తమ అందరికీ ఎంతో ప్రత్యేకమని వ్యాఖ్యానించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో మోదీ అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు చెప్పారు. హైదరాబాద్‌లోని తమ ఇంటికి ప్రధాని మోదీని స్వాగతించడం గొప్ప విశేషమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. మోదీ తమ కుటుంబానికి అందించిన ఆప్యాయత, ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబంలోని మూడు తరాలు ప్రధానితో కలిసి ఉండటం ముఖ్యంగా గుర్తుండి పోయే మధుర జ్ఞాపకమని చెప్పుకొచ్చారు. మోదీ.. తన కుమారుడు నారా దేవన్ష్‌ను ఆశీర్వదించడం నిజంగా గొప్ప అదృష్టమని తెలిపారు. ఎప్పటిలాగే, తాను దేశంపై ఆయన అచంచలమైన నిబద్ధతతో ప్రేరణ పొందానని అన్నారు. ప్రజల సేవలో మరింత కష్టపడి తాను పనిచేయడానికి మోదీ నుంచి స్ఫూర్తి పొందానని తెలిపారు. ఇలాంటి క్షణాలు జీవితాంతం ఎంతో గుర్తుండి పోతాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## మరికల్ ఎస్సై రాములకు బీజేపీ మండల నాయకుల వినతి ;



నారాయణపేట జిల్లా, ధన్వాడ గ్రామ చెరువు నుంచి అక్రమంగా ఒండ్రు మట్టి తరలిస్తున్న టిప్పర్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మరికల్ మండల బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ధన్వాడ గ్రామ చెరువు నుంచి మరికల్ మండల కేంద్రంలోని ఇటుక బట్టీలకు కొంతమంది టిప్పర్ల ద్వారా అక్రమంగా ఒండ్రు మట్టి తరలిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం తప్పకుండా పోతుంది. చెరువు పరిరక్షణకు కూడా భంగం కలుగుతోంది. కాబట్టి, ఈ టిప్పర్లను వెంటనే గుర్తించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాము. లేనియెడల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## అనుమతులు లేకుండా మద్యం దుకాణాల వద్ద సిట్టింగ్‌లు ;



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఆత్మకూరు, మాధవరం వెళ్లే రహదారిపై మద్యం దుకాణాల వద్ద అనుమతులకు విరుద్ధంగా సిట్టింగ్‌లు, గుడిసెలు, చేప ఫ్రై గుడిసెలు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారుల అనుమతి లేకుండా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఇప్పటివరకు ఈ ప్రదేశాన్ని పరిశీలించకపోవడం, ఎట్టి చర్యలూ తీర్చలేదని పలు ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు వాపోతున్నారు. మద్యం దుకాణాల సమయం ముగిసినా డబ్బాల వెనుక తడకలు వేసి సిట్టింగ్‌లు నడుపుతూ, మద్యం అందిస్తున్నారు. రోడ్లపై విచ్చలవిడిగా ఈ కేంద్రాలు ఏర్పడటంతో యువకులు మద్యం సేవించి ప్రమాదాలకు గురవుతున్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే ఆత్మకూరు రహదారిపై ఈ సిట్టింగ్‌లు, డబ్బాలపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు, యువకులు కోరుతున్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ స్పీకర్ మదుసూధనాచారి

చౌటుప్పల్ మే 14 న్యూస్ వార్

పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ లో ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్వామి వారి కళ్యాణం ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర మాజీ స్పికర్ సిరికొండ మదుసూధనాచారి హాజరైన సందర్భంగా. కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన అశేష భక్తజన సమూహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు నేను ఈ కళ్యాణ మహోత్సవానికి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రపంచానికే ఆధ్యాత్మిక జ్ఞాన బోధన చేసిన గొప్ప అధ్యాత్మిక వేత్త అన్నారు. స్వామి వారు తన కాలజ్ఞాన బోధనల ద్వారా సమాజాన్ని చైతన్య పరచడమే కాకుండా సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాలనుండి ప్రజలను జాగృతం చేసిన మహా పురుషుడని కొనియాడారు. ఆధ్యాత్మిక జీవనం అంటే అందరూ సోదర భావంతో మంచి కర్మలు చేసి జీవించడమేనని, స్వామి వారు అందించినటువంటి బోధనలో అప్పుడే చెప్పెను బ్రహ్మం గారు అనే నానుడి ప్రజల్లో ఆనాటి నుండి భవిష్య తరాలకు కూడా వినిపిస్తుందన్నారు. స్వామి వారు బోధించిన కాలజ్ఞానం, కాళికాంబ హంస కాళికాంబ మొదలైన సాహిత్యం ప్రజల హృదయాలలో అనగా అన్ని వర్గాల ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా సమాజంలో అమ్మ ప్రేమ మరియు భక్తి ఇవి రెండు ఎప్పుడు కూడా కల్తీ కాకూడదు అని చెప్పారు. సమాజంలో రెండు రకాల మనుషులు ఉంటారని మొదటి రకం దాతలు రెండో రకం గ్రహీతలని, దాతలు మాత్రం మరణానంతరం కూడా జీవించి ఉంటారని



దాతృత్వ భావం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సందర్భాల్లో విశ్వకర్మ బంధువుల ఆహ్వానంతో ఎన్నో ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు వెళ్లడం జరిగింది కానీ ఈరోజు నా జీవితంలో ఎన్నడూ మరపురాని ముద్రగా ఈఅపురూపమైన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భం మిగిలిపోతుందని అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో ఎంతో శ్రమకు ఓడ్చి ఈ బ్రహ్మంగారి దేవాలయాన్ని మీరు నిర్మించుకోవడం ఆనందంగా ఉందని నిర్మాణానికి సహకరించిన దాతలకు నిర్మాణ నిర్వహణ బాధ్యత వహించిన కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

# ఉపాధి పనుల్లో అలసత్వం సహించం

## రైతులకు ఇబ్బందులు కలిగితే అధికారులే బాధ్యులు

### కొమిరెడ్డిపల్లిలో ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రంపై ఎంపీడీవో మంజుల ఆకస్మిక తనిఖీలు

గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న ఉపాధి హామీ పనులు ప్రజలకు ఉపయోగపడేలా, పూర్తి పారదర్శకతతో కొనసాగాలని ఎంపీడీవో మంజుల స్పష్టం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం, రైతులకు ఇబ్బందులు, కూలీలకు అసౌకర్యాలు తలెత్తితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గండీడ్ మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ దొంగల సుజాతతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా





పరిశీలించారు. పనుల వద్దకు వెళ్లిన ఎంపీడీవో మంజుల కూలీలతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాజరు నమోదు, మస్టర్ నిర్వహణ, పనుల నాణ్యత, పనుల పురోగతి తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. పనులు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా గ్రామానికి శాశ్వత ప్రయోజనం చేకూరేలా ఉండాలని సూచించారు. గ్రామాల్లో చెరువుల అభివృద్ధి, రోడ్ల మరమ్మతులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించిన ఎంపీడీవో, ఉపాధి హామీ పనులకు వచ్చే మహిళా కూలీలకు ప్రత్యేక సౌకర్యాలు ఉండేలా చూడాలని పేర్కొన్నారు. వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, కార్మికుల హక్కులను కాలరాయడం సహించబోమని హెచ్చరించారు. పనుల్లో ఎలాంటి అవకతవకలు, నాణ్యత లోపాలు బయటపడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో మంజుల, సర్పంచ్ దొంగల సుజాత కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు, ధాన్యం తూకం విధానం, నాణ్యత పరీక్షలు, గన్నీ సంచుల లభ్యత, హమాలీల సేవలపై ఆరా తీశారు. రైతులు రోజుల తరబడి కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని, రైతుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని వేగంగా కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. తూకంలో మోసాలు, చెల్లింపుల ఆలస్యం, మధ్యవర్తుల జోక్యం వంటి అంశాలు బయటపడితే సహించబోమని హెచ్చరించారు. రైతులు తీసుకొచ్చిన ప్రతి గింజకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, విశ్రాంతి షెడ్లు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల సుజాత, గ్రామ గౌడ్ కుర్మయ్య గొల్ల వెంకటయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ జడ్.పి.హెచ్.ఎస్. బాలుర పాఠశాలకు డ్రాయింగ్ మాస్టర్ పోస్టు భర్తీ చేయాలి;





నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్. బాయ్స్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న అనిల్ అనే విద్యార్థి చిన్నప్పటి నుంచి డ్రాయింగ్‌పై ఆకర్షణ కలిగి ఉన్నాడు. ప్రస్తుతం ఆ పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ లేరు. అయినా, అక్కడి విద్యార్థులు డ్రాయింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. ధన్వాడ జడ్.పి.హెచ్.ఎస్. బిజ్వార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్‌గా పనిచేస్తున్న అర్షద్‌ను అనిల్ సలహా తీసుకుంటూ, అవసరమైన మెటీరియల్‌ను కూడా అందుకుంటున్నాడు. విద్యాశాఖ అధికారులు స్పందించి, ధన్వాడ జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలకు డ్రాయింగ్ పోస్టును భర్తీ చేయాలని విద్యా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## చండూరు డిగ్రీ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్

విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల పర్యవేక్షణే కీలకం: ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్

చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల సందర్భంగా గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువు, హాజరు, క్రమశిక్షణపై అధ్యాపకులు తల్లిదండ్రులతో చర్చించడంతో పాటు కళాశాలలోని ల్యాబ్‌లు, గ్రంథాలయ వసతులను వారికి వివరించారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,